పేదల గుండెల్లో రారాజు వైఎస్సార్

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు
- వాడవాడలా వైఎస్సార్‌కు ఘన నివాళి

సీతమ్మధార : సంక్షేమ పాలనకు పర్యాయ పదం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వైఎస్సార్ సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు అన్నారు. వైఎస్సార్ 15వ వర్ధంతి కార్యక్రమాలు నియోజకవర్గంలో సోమవారం నిర్వహించారు. ఇందులో భాగంగా జీవీఎంసీ 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో నక్కవానిపాలెం ఇందిరాగాంధీ పార్కులో గల వైఎస్సార్ విగ్రహానికి కేకే రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ అమలు చేసిన సంక్షేమ పథకాలతో లబ్ధిపొందిన వారంతా ఇప్పటికీ ఆ మహనీయుడిని స్మరించుకుంటున్నారని గుర్తు చేశారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందని కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పేడాడ రమణకుమారి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్‌రాజు, వావిలపల్లి ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు, జీవీ రమణి, బులుసు జగదీష్, పామేటి బాబ్జీ, పార్టీ వార్డు అధ్యక్షులు పైడి రమణ, నీలి రమణ, డైరెక్టర్లు పైడి శ్రీను, కె.సుశీల, ఐ.రవికుమార్, జేసీఎస్ ఇన్‌చార్జి కరి మురళీకృష్ణారెడ్డి, అమర్‌రెడ్డి, బి.గోవింద్, అశోక్, కె.చిరంజీవి, కె.రామారెడ్డి, సునీల్, హరి, జ్ఞానేష్, గోపి, పద్మశేఖర్, రఘురామరెడ్డి, బుజ్జి లోకేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నక్కవానిపాలెం ఇందిరాగాంధీ పార్కు వద్ద వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన తర్వాత మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు, నాయకులు

- స్థానిక రాధాకృష్ణ లే అవుట్‌లో గల పాపా హోమ్‌లో వైఎస్సార్ చిత్రపటానికి సింహాద్రి అప్పన్న ప్రచార సమాఖ్య వ్యవస్థాపకుడు సనపల నారాయణస్వామి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అనంతరం బాలికలకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో 50వ వార్డు కార్పొరేటర్ వి.ప్రసాద్, జీవీఎంసీ మాజీ ఫిజికల్ డైరెక్టర్ పొన్నాడ అప్పారావు, పాతపట్నం రామ్మోహన్, ఏవీఎస్ రాజు, సనపల రమేష్, కె.జగదీష్, ఎం.సరస్వతి పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ

తాటిచెట్లపాలెం: డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు జీవీఎంసీ 42వ వార్డు పరిధిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ బులుసు జగదీష్ ఆధ్వర్యంలో జగన్నాథపురంలో గల ప్రియదర్శిని వృద్ధుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు దివంగత వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ఎంతో లబ్ధి పొందారని కొనియాడారు. కొందరు శస్త్రచికిత్సలు చేయించుకుని పునర్జన్మ పొందారని, లక్షలాది మంది విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించగలిగారని జగదీష్ తెలిపారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు కొయిలాడ శంకర్ నారాయణ, సబ్బి నూకరాజు, కేవీ రమణమూర్తి, రిజ్వాన్‌ఖాన్, బీఎస్ రెడ్డి, షాజహాన్, పాదరాజు, వెంకటేష్, చిన్ని, శివ, పీలా గణేష్, మాజీ డైరెక్టర్ నాగమణి, గౌరి, కృష్ణవేణి, కనకమహాలక్ష్మి, స్వర్ణ, లక్ష్మి, కోకిల, సుజాత, శ్రీదేవి పాల్గొన్నారు.


వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ, నాయకులు

దివ్యాంగులకు అన్నదానం

సీతంపేట : దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు మువ్వల పోలారావు, మువ్వల సంతోష్ ఆధ్వర్యంలో అక్కయ్యపాలెంలో గల పావని ఇన్‌స్టిట్యూట్ ఫర్ మల్టీపుల్ హ్యాండికాప్డ్ సంస్థలో సోమవారం అన్నసమారాధన నిర్వహించారు. పార్టీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ముఖ్య అతిథిగా పాల్గొని దివ్యాంగులకు అన్నప్రసాదం వడ్డన చేశారు. కార్యక్రమంలో ఎం.సునీల్, వెంకటేష్, రాజు, శ్రావణ్, అశోక్, శ్రీను పాల్గొన్నారు.

మర్రిపాలెం : జీవీఎంసీ 49వ వార్డు పరిధి అల్లూరి సీతారామరాజునగర్ ప్రాంతంలో ఉన్న దివంగత వైఎస్సార్ విగ్రహానికి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చరిత్రలో మరిచిపోలేని మహనీయుడు వైఎస్సార్ అని శంకరరావు కొనియాడారు.

- జీవీఎంసీ 50వ వార్డులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పొన్నాడ అప్పారావు, సనపల వరదరాజులు, ఏవీఎస్ రాజు, ఎం.వి.రెడ్డి, రామారావు పాల్గొన్నారు.
- జీవీఎంసీ 51వ వార్డు కార్యాలయంలో దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల గుండెచప్పుడు వైఎస్సార్ అని కొనియాడారు. నాయకులు పైడి శ్రీను, బి.తిరుమలరావు, అప్పారావు పాల్గొన్నారు.


వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నారాయణస్వామి, కార్పొరేటర్ ప్రసాద్


వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ 42వ వార్డు శ్రేణులు


దివ్యాంగులకు వడ్డన చేస్తున్న కేకే రాజు


వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావు, నాయకులు


వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్

క్లుప్తంగా

శివాలయంలో మెరైన్ ఎస్పీ పూజలు


శివాలయంలో మెరైన్ ఎస్పీ దంపతులు

సీతమ్మధార : మెరైన్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పీవీఆర్‌ఎస్‌ఎస్‌ఎస్‌ఎంవీ రవివర్మ సోమవారం నక్కవానిపాలెంలో గల ఉమా నీలకంఠేశ్వర స్వామి దేవస్థానంలో పూజలు చేశారు. ఆయన ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో సతీసమేతంగా శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం అర్చకులు రామారావుశర్మ, వజ్జిల ఉమామహేష్ పూజలు చేశారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 9 వినతులు


ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న తహసీల్దార్ రమేష్

సీతమ్మధార: స్థానిక సీతమ్మధార అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు వినతులు అందజేశారు. తహసీల్దార్ ఎం.రమేష్ సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు 9 మంది నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎ.త్రినాథ్, ఆర్ఐ ఇబ్రహీం, వీఆర్‌వోలు, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

ఘనంగా పవన్ జన్మదిన వేడుకలు


కేకు కట్ చేస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, ఉషాకిరణ్, తదితరులు

సీతమ్మధార : స్థానిక బాలయ్య శాస్త్రి లే అవుట్ వద్ద గల బీజేపీ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త పసుపులేటి ఉషాకిరణ్, నాయకులు శ్యామలాదీపిక, సునీల్, హేమ, హరిత, నీరుకొండ దివాకర్, బోడసింగి శ్రీధర్, ఇజరపు కృష్ణ, త్రివేణి పాల్గొన్నారు.

యూపీఎస్‌కు సవరణలతో మరింత మేలు


మాట్లాడుతున్న సంపత్‌కుమార్

తాటిచెట్లపాలెం: కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన యూపీఎస్ (యూనిఫైడ్ పెన్షన్ స్కీం)ను తాము స్వాగతిస్తున్నామని, అయితే ఇందులో కొన్ని సవరణలు చేస్తే రైల్వే కార్మికులకు మరింత మేలు చేకూరుతుందని ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ జోనల్ ప్రెసిడెంట్ జె.సంపత్ కుమార్ అన్నారు. దొండపర్తిలోని డీఆర్‌ఎం కార్యాలయం వెనుక వైపు గల యూనియన్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్‌పీఎస్‌ను రద్దు చేయాలని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వే మెన్ (ఎన్‌ఎఫ్‌ఐఆర్), ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ 20 ఏళ్లుగా పోరాటాలు చేస్తున్నాయని, ఆ పోరాటాల ఫలితమే యూపీఎస్ అని తెలిపారు. అయితే ఇందులో కూడా కొన్ని సవరణలు చేయాలని కోరారు. సమావేశంలో టి.నరసింగరావు, టి.వి.మాహేశ్వరరావు, ఎ.వెంకటరావు, ఎస్ఎస్ఎల్ కోటేశ్వరావు, కె.నాగేశ్వర్రావు, ఎంపీ అప్పారావు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వో యూపీహెచ్‌సీ సందర్శన

మహారాణిపేట : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ పి.జగదీశ్వరరావు సోమవారం రామ్‌నగర్‌లోని భానోజీ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకుని రికార్డులు పరిశీలించారు. అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ అమలుపై ఆరా తీసి పలు సూచనలు చేశారు. ఆశ కార్యకర్తలు, వైద్యాధికారులను సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాల పత్రికావిష్కరణ


కరపత్రిక ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

తాటిచెట్లపాలెం : జీవీఎంసీ 45వ వార్డు పరిధి తాటిచెట్లపాలెం జాతీయ రహదారి పక్కన గల శ్రీ లక్ష్మీ వినాయక ఆలయంలో శ్రీ గురుపాద సేవా సమితి ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన పత్రికను సోమవారం ఆవిష్కరించారు. ఆలయ అర్చకులు బాలానంద శివాచార్య మాట్లాడుతూ ఈ నెల 7 నుంచి 15 వరకు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో శ్రీ గురుపాద సేవా సమితి ప్రతినిధులు ఎంవీఆర్ మూర్తి, పీవీజీ రావు, ఆర్‌వీఆర్ మూర్తి, ఆర్.శ్రీధర్, ఎంవీ రాజశేఖర్ పాల్గొన్నారు.

ఐటీఐ ట్రైనింగ్ అధికారికి సత్కారం

కంచరపాలెం: స్థానిక ప్రభుత్వ పాత ఐటీఐలో ట్రైనింగ్ అధికారిగా పనిచేసిన డి.ఉమా మహేశ్వరరావును కళాశాల ప్రిన్సిపాల్ జె.శ్రీకాంత్, కళాశాల పూర్వ విద్యార్థులు సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ మేరకు రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్.వి.రమణ, కళాశాల ప్రిన్సిపాల్ జె.శ్రీకాంత్ మాట్లాడుతూ 1988 నుంచి ఎంతో మంది విద్యార్థులకు ఉత్తమ శిక్షణ ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చేలా కృషి చేసిన ఉమామహేశ్వరరావు సేవలు ఎంతో అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వై.ఉమాశంకర్, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌వీ రమణ

పగలే విద్యుత్ వెలుగులు


సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్సన్‌లో పగలే వెలుగుతున్న లైట్లు

సీతమ్మధార : జీవీఎంసీ జోన్ – 3 పరిధిలో అవసరమైన చోట రాత్రి పూట వీధిలైట్లు వెలగకపోయినా... కొన్ని ప్రాంతాల్లో మాత్రం పగలు కూడా వీధి లైట్లు వెలుగుతున్నాయి. జోన్ – 3 విద్యుత్ విభాగం సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని... కాంట్రాక్టర్ మీద ఇంజినీర్ల పర్యవేక్షణ లేకపోవడం వల్లే తరచూ ఇలా జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. జీవీఎంసీ 14వ వార్డు సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్సన్ ప్రాంతంలో కొద్ది రోజులుగా పగలు కూడా వీధిలైట్లు వెలుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధిలైట్ల వ్యవస్థను గాడిలో పెట్టాలని పలువురు కోరుతున్నారు.

దేశ ప్రగతిలో సాహిత్యం కీలకం

సీతంపేట: దేశాభివృద్ధి, ప్రగతికి భాష, సాహిత్యం ఎంతగానో దోహదపడతాయని ప్రముఖ భాషావేత్త డాక్టర్ సుసర్ల శారదాపూర్ణ అన్నారు. తెలుగు, సంస్కృత భాషల్లో విస్తృత పరిశోధనలు చేసి, రెండు భాషల్లో పీహెచ్‌డీ సాధించి వీటిపై దేశ విదేశాల్లో అవగాహన కల్పిస్తున్న శారదా పూర్ణను బరంపురం విశ్వవిద్యాలయం డి లిట్ పురస్కారంతో ఇటీవల గౌరవించింది. ఈ సందర్భంగా విశాఖ సాహితి ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో అభినందన సభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శారదా పూర్ణ మాట్లాడుతూ పీహెచ్‌డీ వరకు విద్యాభ్యాసం విశాఖలోనే కొనసాగిందని, కులపతి మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్యులు శిష్యరికం మరింత ఉజ్వలంగా సాగిందన్నారు. తెలుగు, సంస్కృత భాషల్లో పదకవితా పితామహులు తాళ్లపాక అన్నమాచార్య రచనలపై పరిశోధన చేయడంతోపాటు వాటిని మానవాళికి ఉపయోగపడేలా ప్రచారం చేశానని తెలిపారు. జీవనాడీ వ్యవస్థ, వేద విజ్ఞానం, సామాన్య లౌకిక జీవనం, దేశవైభవం అంశాలపై ఏడు ప్రకరణాలలో పరిశోధన వివరించానని తెలిపారు. విశాఖ సాహితి ఉపాధ్యక్షురాలు కందాళ కనకమహాలక్ష్మి మాట్లాడుతూ శారదాపూర్ణ తెలుగు, సంస్కృత భాషల్లో పీహెచ్‌డీ చేసి బంగారు పతకాలు పొందడం విశేషమన్నారు. అనంతరం దుశ్శాలువాతో శారదాపూర్ణను సత్కరించారు. విశాఖ సాహితి కార్యదర్శి శంకర్ నీలు భాగవతుల మాట్లాడుతూ సాహిత్యంలో అత్యున్నత పురస్కారం డి లిట్ సాధించి శారదాపూర్ణ అందరికీ స్ఫూర్తిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో సుసర్ల రామగోపాల్, కుటుంబ సభ్యులు, సాహితీ ప్రియులు పాల్గొన్నారు.


శారదాపూర్ణను సత్కరిస్తున్న కందాళ కనకమహాలక్ష్మి, శంకర్ నీలు

రైతుబజార్ పైకి సామగ్రి విసిరితే కఠిన చర్యలు

- ఆక్సిజన్ టవర్స్ నివాసులకు ఏసీపీ నరసింహమూర్తి హెచ్చరిక

సీతమ్మధార: సీతమ్మధార రైతుబజార్ పైకి ఆక్సిజన్ టవర్స్ నుంచి సామగ్రి విసిరితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ (వెస్ట్) అన్నెపు నరసింహమూర్తి హెచ్చరించారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు సీతమ్మధారలో గల ఆక్సిజన్ టవర్స్‌లో సోమవారం సాయంత్రం నివాసితుల సంఘం ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలు ఆకతాయి పనులు చేయకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రైతుబజార్ నుంచి అపార్ట్‌మెంట్ భవనం వైపు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆదివారం రాత్రి రైతుబజార్ మీదకు ప్యాకెట్ ఎవరు విసిరారన్న విషయం మీద ఆధారాలున్నాయని, తగిన విచారణ చేస్తున్నామని తెలిపారు. అపార్ట్‌మెంట్ వద్ద సెక్యూరిటీ పటిష్టం చేసుకోవాలని హితవు పలికారు. ఇటీవల కాలంలో మాదకద్రవ్యాల వాడకం బాగా పెరిగిపోతోందని ఏసీపీ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గంజాయి వాడకం, అక్రమ రవాణా పెరుగుతోందని తెలిపారు. పిల్లలు మాదకద్రవ్యాల బారిన పడకుండా పెద్దలు చూసుకోవాలని కోరారు.


మాట్లాడుతున్న ఏసీపీ నరసింహమూర్తి

అసలేం జరిగిందంటే...

పక్కనే గల ఆక్సిజన్ టవర్స్ అపార్ట్‌మెంట్స్ నుంచి ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో ఓ ప్యాకెట్ వచ్చి సీతమ్మధార రైతుబజార్‌లోని రైతుల స్టాల్ మీద పడింది. దీంతో రైతులు సదరు ప్యాకెట్ తెరిచి చూడగా... అందులో పిల్లల డ్రాయింగ్ రంగులు, జామెట్రీ బాక్సు సామగ్రితోపాటు ఓ రాయి కూడా వుంది. దీంతో సదరు రైతులు ఈ విషయంపై రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్ కొండబాబు, సహాయకుడు సతీష్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం రైతులు, సిబ్బంది కలిసి అపార్ట్‌మెంట్ వద్దకు చేరుకుని అసోసియేషన్ పెద్దలతో మాట్లాడారు.

గతంలో కూడా సీసాలు, ఇతర సామగ్రి పైనుంచి వచ్చి పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చి ఆదేశాల మేరకు ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి సోమవారం సాయంత్రం ఆక్షిజన్ టవర్స్ వద్దకు చేరుకుని నివాసితులతో సమావేశం నిర్వహించారు.

చెత్త, వ్యర్థాలు తొలగించారు


చెత్త తొలగిస్తున్న పారిశుధ్య సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

కంచరపాలెం: జీవీఎంసీ 56వ వార్డు కంచరపాలెం పరిధి రాజీవ్‌కాలనీ, ముత్యమాంబకాలనీల్లో నెలకొన్న సమస్యలపై జీవీఎంసీ పబ్లిక్‌హెల్త్ అధికారులు స్పందించారు. ఇక్కడి సమస్యలపై 'టిడ్కో నివాసితులకు నరకయాతన' శీర్షికతో సాక్షి పత్రికలో సోమవారం ప్రచురించిన కథనానికి జోన్-5 కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు పబ్లిక్ హెల్త్ ఏఎంహెచ్‌వో డాక్టర్ సునీల్‌కుమార్ పర్యవేక్షణలో వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ జె.రమేష్ నేతృత్వంలో పారిశుధ్య సిబ్బంది చెత్త, వ్యర్థాలు తొలగించారు.

ప్రమాదాల నివారణకు కృషి


ట్రాఫిక్ సీఐ దాశరథి

మర్రిపాలెం : కంచరపాలెం పరిధిలో ప్రమాదాల నివారణకు కృషి చేస్తానని ట్రాఫిక్ సీఐ దాశరథి అన్నారు. సోమవారం ఆయన ట్రాఫిక్ సీఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. సాధారణ బదిలీల్లో భాగంగా హార్బర్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ నుంచి కంచరపాలెం ట్రాఫిక్ స్టేషన్‌కు దాశరథి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన సీఐ ప్రసాద్‌ను వీఆర్‌కు బదిలీ చేశారు.

పుష్పాంజలి సాహుకు ఘన నివాళి


సంతాప సభలో మాట్లాడుతున్న ఐద్వా నాయకులు

కంచరపాలెం : ఇటీవల మృతి చెందిన కంచరపాలెం జోన్ ఐద్వా కార్యదర్శి, సీపీఎం జోన్ కమిటీ నాయకురాలు ఎ.పుష్పాంజలి సాహుకు పలువురు నివాళులర్పించారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా), డ్వాక్రా సంక్షేమ సంఘం కంచరపాలెం జోన్ కమిటీ సంయుక్తంగా సోమవారం కంచరపాలెం బీఎస్ఆర్ భవనంలో సంతాపసభ నిర్వహించారు. ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు బి.పద్మ, వై.సత్యవతి, మాజీ కార్పొరేటర్, పార్టీ జోన్ కార్యదర్శి బొట్టా ఈశ్వరమ్మ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రమణి, ప్రియాంక, వరలక్ష్మి, భారతి, విజయలక్ష్మి, విమల, ఆర్.భాగ్యలక్ష్మి, ఎం.సుజాత, జయలక్ష్మి, కమల, అనురాధ, అనంతలక్ష్మి, విజయ పాల్గొన్నారు.